# టఫ్ పథకము మార్గదర్శక సూత్రములు

**పరిచయము:**

భారతదేశంలో చేనేత రంగం అధికారికంగా, వారసత్వముగా మరియు సంస్కృతిగా ప్రధానమైన పాత్రను ఆర్థిక పరంగా వహించుచున్నది. భారత దేశంలో వ్యవసాయ వ్యవస్థ మొదటిదయితే చేనేత పరిశ్రమ రెండవదిగా అత్యధికమైన ఉపాధిలో దాదాపుగా 65 లక్షల మంది చేనేత కార్మికులు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని కార్మికులుగా పనిచేయుచున్నారు .

అభివృద్ధి సంచాలకులు (చేనేత మరియు జౌళి) శాఖ, భారత ప్రభుత్వం, క్రొత్తఢిల్లీ వారు చేనేత పరిశ్రమకు వివిధ రకాల పథకాలను అమలు పరుస్తూ ఉదా: సబ్సిడి, ఉత్పత్తి, క్రయ విక్రయాలకు ఎంతో చేయూతను అందిస్తున్నారు . ఇది క్రొత్తరకమైన / వివిధ వస్తువులకు దేశీయ / విదేశీయ మార్కెటులలో చాలా సహాయంగా ఉంది. ఏమైనను సాంకేతికపరంగా ఉన్నత శ్రేణికి తీసుకురావడం చాలా అవసరంగా ఉంది. నేత నేయడం, ప్రిలూమ్ / పోస్ట్ లూమ్.

## పథకము యొక్క లక్ష్యాలు

1) లబ్ధి పొందే పారిశ్రామికులకు అన్ని రకాల ఉత్పత్తి కార్యక్రమాలు పరస్పర సహకారాల ద్వారా ఒకే చోట సదుపాయాలను సమకూర్చి, ప్రోత్సాహాన్ని అందించడం.
2) దేశీయ, విదేశీయ ఉత్పత్తి మరియు మన్నికకై “టఫ్” పథకముతో వ్యవస్థాపించుటకై ప్రయత్నాలు జరగడం.
3) ఉత్పత్తి కాలవ్యవధిని తగ్గించుట ద్వారా వస్తువు సరఫరాను సకాలంలో అందించుట.
4) వస్తువు మరియు నాణ్యత ప్రమాణాలను పెంచుట, ధర మరియు నాణ్యత విషయములను దేశీయ మరియు ఎగుమతి మార్కెట్ లో పోటీతత్త్వమును సాధించుట.

## 3. పథకము క్రింద లభించు ప్రయోజనాలు

1) ఋణ సంస్థలు సాధారణ వడ్డీ యొక్క 5 శాతం పూర్తి వడ్డీని రూపి టర్మ్ ఋణంగా (RTL) అందించడం.
2) 25శాతం మూలధన సబ్సిడి అందించడం.

## 4. చేనేత మగ్గములకు టఫ్ పథకము అమలు

1) ప్రభుత్వ తీర్మానంలో వ్యవహరించిన అన్ని రకముల యంత్ర సామాగ్రికి కాలానుగుణముగా మరమగ్గములు / జౌళి రంగములకు అమలు చేయుచున్న ప్రాతిపదికను చేనేత రంగమునకు కూడా టఫ్ పథకము క్రింద లబ్ది చేకూర్చటము.

2) చేనేత రంగములోని నేత కార్యక్రమము మినహా మరమగ్గములు / మిల్లు రంగములో ఇతర కార్యక్రమములు ప్రత్యేకించి ప్రాసెసింగ్ విధానము సమానముగా నున్నది.

3) విద్యుత్తు వినియోగంలోని కార్యక్రమములు ఈ పథకము పరిధిలోనికి వచ్చును.

## 5. పథకం క్రింద అందించే సహాయం

చేనేత మగ్గముల అధీనంలో ప్రి లూమ్ మరియు పోస్ట్ లూమ్ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం నూతన సామాగ్రిని, పరికరముల కొనుగోలు మీద 25 శాతం మూలధన సబ్సిడిని అందించబడును. రూ. 80.00 లక్షల ప్రణాళికకు రూ. 20.00 లక్షలు మూలధన సబ్సిడికి లోబడి చేనేత రంగమునకు సహాయం అదించబడును.

పై సదుపాయము ప్రస్తుతము జౌళి రంగము మరియు జనపనార పరిశ్రమలకు వర్తించు ప్రాతిపదికనే చేనేత పరిశ్రమకు కూడా 25 శాతం మూలధన సబ్సిడి అందించబడును. ఈ సదుపాయము 2006-07 సంవత్సరము నుండి వర్తింపచేయబడుచున్నది.

## 6. నిధుల విడుదల

- ఋణ పరపతితో కూడిన “ప్రాజెక్టు” మిషనరీ మరియు పరికరాలను నెలకొల్పిన తర్వాత సంబంధించిన చేనేత సేవా కేంద్రము అధికారి పరిశీలన తరువాత సంబంధిత ఆర్థిక సంస్థ / బ్యాంకునకు సబ్సిడిని చేనేత అభివృద్ధి కమీషనరు, జౌళి శాఖ, భారత ప్రభుత్వం, క్రొత్తఢిల్లీ వారి నుండి నేరుగా విడుదల చేయబడును.
- ఋణ పరపతి లేని ప్రాజెక్టులకు యంత్రసామాగ్రి మరియు పరికరములను నెలకొల్పిన తర్వాత సంబంధిత చేనేత సేవా కేంద్రం, అధికారి పరిశీలన మేరకు లబ్దిదారునకు నేరుగా సబ్సిడి చేనేత అభివృద్ధి కమీషనరు, కొత్తఢిల్లీ వారిచే విడుదల చేయబడును.

## 7. ప్రాజెక్టు కాల పరిమితి

యంత్ర సామాగ్రిని, నెలకొల్పి ఉత్పత్తిని ప్రారంభించుటకు గరిష్ట కాల పరిమితి రెండు సంవత్సరములు.

## 8. అర్హత గల సంస్థలు

ఈ పథకము క్రింద ప్రస్తుతము ఉన్న చేనేత యూనిట్లకు అనగా సాముదాయక వర్క్ షెడ్ లలో కనీసం 10 మగ్గములు నెలకొల్పిన యూనిట్లకు మూలధన సబ్సిడి ప్యాకేజి అందిచబడును. అదే

విధముగా క్రొత్త యూనిట్లకు కూడా పైన సూచించిన ప్రాతిపదికన మూలధన సబ్సిడి అందించబడును.

ఈ పథకము క్రింద ప్రైవేటు చేనేత ఎంటర్ ప్రీనర్స్ , ప్రాధమిక చేనేత సహకార సంఘాలు, రాష్ట్ర స్థాయి చేనేత సహకార సంఘం (అపెక్స్), రాష్ట్రస్థాయి చేనేత కార్పొరేషన్లు . స్వచ్ఛంద సంస్థలు / స్వయం సహాయక పొదుపు సంఘాలు ( చేనేత ప్రాతిపదిక ), జాతీయ స్థాయి చేనేత సంస్థలు ఈ పథకం క్రింద లబ్ది పొందుటకు అర్హులు.

9. **యంత్ర సామాగ్రి / పరికరాలు**

ఈ పథకము క్రింద లబ్ది పొందుటకు అర్హత గల యంత్ర సామాగ్రి / పరికరముల జాబితాను ఈ పథకములోని బుక్ లెట్ సెక్షన్-4లో పొందుపరచబడినది. ఈ పథకము క్రింద సాధించిన ప్రగతిని టెక్స్ఇండియా.కామ్ యందు చూడవచ్చును.

**10. ప్రతిపాదనలు సమర్పించుట (విధానాలు)**

ఈ పథకము క్రింద ప్రాజెక్టు ప్రతిపాదనలు అనుబంధం-1 లో సూచించిన మార్గదర్శక సూత్రముల ప్రకారం సమర్పించవలెను.

**11. ప్రాజెక్టు నిర్ధారణ కమిటీ**

చేనేత సేవా కేంద్రం, జోనల్ అధికారి వారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పిఎసి ప్రాజెక్టు యొక్క భౌతిక మరియు ఆర్థిక స్వయం భరన శక్తిని మదింపు చేయుట. మరియు ప్రాజెక్టు ద్వారా ఉపాధి అవకాశాల
ఏర్పాటు, చేనేత కార్యక్రమము ఆదాయం, వస్తు అభివృద్ధి / ఉత్పత్తి వైవిధ్యం, ఎగుమతుల ఖర్చులు – లబ్ది నిష్పత్తి. ఈ ప్రాతిపదికన మదింపు చేయబడును.

దిగువ సభ్యులు కమిటీలో ఉంటారు.

| | | |
|---|---|---|
| 1 | జోనల్ అధికారి సంబందిత చేనేత సేవా కేంద్రం | ఛైర్మన్ |
| 2 | చేనేత జౌళి శాఖ సంచాలకుల వారి ప్రతినిధి | మెంబర్ |
| 3 | స్థానిక జౌళిశాఖ /ఐఐహెచ్ టి/నిఫ్ట్ / నిడ్ / మేనేజ్ మెంట్ సంస్థ / జౌళి పరిశోధన సంస్థ ప్రతినిధి | మెంబర్ |
| 4 | చేనేత అభివృద్ధి కమీషనరు, క్రొత్త ఢిల్లీ వారిచే నామనిర్దేశము చేయబడిన వారి కార్యాలయ అధికారి | మెంబరు |
| 5 | సంబంధిత చేనేత సేవా కేంద్రం అధికారి | కన్వీనరు |

పై కమిటి తన సిఫారసులతో కూడిన నివేదికలను ప్రాజెక్టు ఆమోదపు కమిటీకి తుది నిర్ణయము నిమిత్తం పంపును. మరియు పై కమిటి సాంకేతిక పరమైన విషయములను కాలానుగుణముగా

సిఫార్సుల మరియు యంత్ర పరికరముల జాబితాల మార్పులను కూడా చేనేత అభివృద్ధి కమీషనరు (డిసిహెచ్) వారికి సూచించుట జరుగును.

## 12. ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ (పిఏసి)

చేనేత అభివృద్ధి కమీషనరు, క్రొత్తఢిల్లీ వారి ఆధ్వర్యంలో ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ సిఫారసు చేసిన ప్రాజెక్టును, ప్రాజెక్టు ఆమోదిత కమిటీకి ఆమోదమునకై సమర్పించబడును.

1) ఐ.ఎఫ్.డబ్ల్యు (జౌళి) ప్రతినిధి

2) సంబంధిత చేనేత సేవా కేంద్రము, జోనల్ డైరెక్టరు

3) చేనేత అభివృద్ధి కమీషనరు, క్రొత్తఢిల్లీ వారిచే నామ నిర్దేశము చేయబడిన ఇతర అధికారి.

4) సంబంధిత జె.డి.సి. (చేనేత) / ఎడిసి (చేనేత)

## 13. పథకము పరివేక్షకత

వ్యక్తిగత ప్రాజెక్టులు, ఆయా పరిధిలోని చేనేత సేవాకేంద్రము వారిచే పర్యవేక్షించబడును.

చేనేత అభివృద్ధి కమీషనరు వారు ఆయా యూనిట్లు సాధించిన ప్రగతిని రాష్ట్రాల వ్యాప్తంగా తనిఖీ చేస్తూ పరివేక్షిస్తారు. ప్రాజెక్టు అమలు పరుచుటకై కాలానుగుణముగా ప్రత్యక్ష తనిఖీలు, ప్రగతి సమీక్షలు చేయడం జరుగును.

## అనుబంధము -I

## ప్రాజెక్టు ప్రతిపాదన సమర్పించే విధానం

టఫ్ (TUF) పథకము క్రింద లబ్దిదారు సంస్థ ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించుటకు మార్గదర్శక సూత్రములు దిగువ తెలుపబడినవి.

(ఎ) లబ్దిదారు సంస్థ ప్రాజెక్టు ప్రతిపాదనలను, సంస్థ యొక్క పూర్తి వివరములతో అనుబంధము -II నందు మరియు సంబంధిత దస్తావేజులు అనుబంధము- III నందు సంబంధిత చేనేత సేవా కేంద్రం ( చేనేత అభివృద్ధి కమీషనరు) వారి పరిధి.

(బి) సంబంధిత చేనేత సేవా కేంద్రం అధికారి పరిశీలించిన ప్రాజెక్టు ప్రతిపాదన మరియు ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలం తనిఖీ కూడ చేనేత సేవా కేంద్రంచే చేయబడును. ఈ ప్రాజెక్టును తదుపరి పరిశీలనార్థం సంబంధిత జోనల్ అధికారి గారికి సంబంధిత దస్తావేజులు మరియు తనిఖీ నివేదిక, అనుబంధం -I మరియు II లతో సమర్పించవలెను .

(సి) చేనేత సేవా కేంద్రం (సంబంధిత) అధికారిచే పంపించబడిన ప్రాజెక్టు ప్రతిపాదనలు ప్రాజెక్టు నిర్ధారణ కమిటిచే నిర్ధారించబడి జోనల్ అధికారి, చేనేత సేవా కేంద్రం గారికి పంపబడుతుంది. నిర్ధారణ చేసి సిఫారసు చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనలు సంపూర్తి దస్తావేజులతో, నిర్దిష్టమైన సిఫారసు మేరకు అమోదమునకై చేనేత అభివృద్ధి కమీషనరుగారికి పంపించబడును.

(డి) సిఫారసు చేయబడిన ప్రాజెక్టు ప్రతిపాదనలు చేనేత అభివృద్ధి కమీషనరు వారి ఆధ్వర్యములో ఆమోదమునకై ప్రాజెక్టు అప్రూవల్ కమిటికి పంపించబడును.

**అనుబంధము -II**

## లబ్ధిదారు సంస్థ పూర్తి వివరములు

| | | | |
|---|---|---|---|
| 1 | సంస్థ పేరు, పూర్తి తపాల చిరునామా | : | |
| 2 | సంస్థ యొక్క పరిస్థితి | : | చేనేత కార్పోరేషన్లు, అపెక్స్ సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రైవేటు వ్యవస్థాపక సంస్థలు మరియు ఇతరములు |
| 3 | రిజిస్ట్రేషను సంఖ్య (రిజిస్ట్రేషను ధృవ పత్రము జతపరచుము). | : | |
| 4 | యూనిట్ విధానము | : | (ఎ) క్రొత్త యూనిట్ / ఆధునీకరించిన యూనిట్ |
| 5 | సమాచారము చేసే వారి పేరు మరియు హెూదా | : | |
| 6 | చేపట్టే కార్యక్రమాలు (చేనేత ఉత్పత్తులతో కలిపి) | : | |
| 7 | సంస్థలో ఉన్న నేత కార్మికుల సంఖ్య ( స్త్రీలు / పురుషులు) (ఎస్ సి / ఎస్ టి / ఒబిసి/ ఇతరములు) | : | |
| 8 | సంస్థచే ఏర్పరుచుకున్న / పనిచేయుచున్న మగ్గముల సంఖ్య (ఇది వరకే ఉన్న యూనిట్టైతే) | : | |
| 9 | గత 3 సంవత్సరముల నుండి సంస్థ యొక్క సంవత్సర ఆవర్తన వివరాలు | : | |
| 10 | గత 3 సంవత్సరముల నుండి ఎగుమతులు ఉన్న యెడల (అట్టి వివరములు) | : | |
| 11 | గత 3 సంవత్సరముల నుండి లాభనష్టాల వివరాలు | : | |
| 12 | గత 3 సంవత్సరముల నుండి జమాఖర్చు లెక్క పరిశీలన వివరములు | : | |
| 13 | చేనేత అభివృద్ధి కమీషనరు వారిచే అమలు చేయబడిన ప్రాజెక్టులు / పథకాలు | : | |

సంస్థ అధికారి సంతకము:

పేరు:

పూర్తి చిరునామ:

ఫోను నం. :

ఫ్యాక్సు నం. :

మొబైల్ నం. :

**అనుబంధము - III**

## <u>ప్రాజెక్టు ప్రొఫైలు</u>

1 ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యము

2 ప్రస్తుతము ఉన్న మౌళిక సదుపాయములు / వర్క్ షెడ్ / సంస్థకు ఉన్న భవనము

3 సంస్థలో అందుబాటులో ఉన్న యంత్రములు / పరికరములు

4 ప్రస్తుతము ఉన్న స్థలము స్వంతమా / అద్దె (అద్దె అయినచో కనీసం 10 సంవత్సరములకు అద్దె ఒప్పందము దరఖాస్తు చేయునాటికి సంస్థలో ఉన్నట్లు సంబంధిత నకలు జతపరచవలెను.

5 మరియు మొత్తము స్థలముతో కూడిన స్థలము ప్లాను మరియు ప్రతిపాదిత నెలకొల్పు పరిధి వివరములు (స్థలము ప్లాను మరియు ఫోటోలు జతచేయవలెను.

6 ప్రతిపాదనలో అవసరమైన యంత్రములు

- ప్రి - లూమ్
- ఆన్ - లూమ్
- పోస్ట్ - లూమ్
- నాణ్యత నియంత్రణ

7 ఏర్పరిచిన వస్తు పరిమాణము

- పాతవి (యంత్రాలు / వస్తువులు)
- ఉద్దేశించినవి (యంత్రాలు / వస్తువులు)

8 యంత్ర సామాగ్రి మరియు పరికరాల అంచనా వ్యయము మరియు సరఫరా దారుని వివరములు (యంత్ర పరికరముల వారి / సరఫరా దారుని వారి)

9 యంత్రములు / పరికరముల మొత్తం ధర

10 సంస్థ నిధుల వివరములు (స్వంత నిధులు / బ్యాంకు ద్వారా)

11 ప్రాజెక్టు కొరకై ఏర్పాటు చేసుకున్న బ్యాంకు పేరు, ఋణము కొరకై చేసుకున్న అన్ని బ్యాంకు దస్తావేజులు

12 అవసరమైన సబ్సిడి (లక్షలలో)

13 ప్రాజెక్టు కోసం ఉద్దేశించిన లబ్దిదారుల సంఖ్య

14 ప్రాజెక్టు ద్వారా సాధించబోవు భౌతిక మరియు ఆర్థిక లాభాల వివరాలు (నేత కార్మికులకు చేకూరు ప్రయోజనములు అనగా ఉపాధి, ఆదాయము, మౌళిక సదుపాయములు మరియు సాంఘిక భద్రత మొదలగునవి)

15 ప్రాజెక్టు క్రింద ప్రతి కార్యక్రమమునకు కాల పరిమితి పట్టికను విడివిడిగా జతపరచవలెను.

సంస్థ అధికారి సంతకము:

పేరు :

పూర్తి చిరునామ :

ఫోను నం. :

ఫ్యాక్సు నం. :

మొబైల్ నం. :